


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు 8


# మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యం

**మహనీయుల త్యాగాలను ఎన్నటికీ మరువ వద్దు...**

**కృష్ణా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.**

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**





మచిలీపట్నం మేజర్ న్యూస్ : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. అందులో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు క్యాంప్ కార్యలయంలో పోలీస్ సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకల నుద్దేశించి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు వారి యొక్క ప్రాణాలను త్యాగం చేస్తే మనకి స్వాతంత్ర లభించిందని వారి యొక్క స్ఫూర్తిని మనలో ఎల్లవేళలా నింపుకొని వారి అడుగుజాడల్లో నడవాలని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. తదుపరి పోలీస్ అధికారులకు, సిబ్బందికి మిఠాయిలు అందజేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు కృష్ణాజిల్లా పోలీస్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. త్రివర్ణ శోభలతో మైదానం కళకళలాడింది. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర భూ గర్భ జలవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హాజరయ్యారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ కు బందరు డిఎస్పి సిహెచ్ రాజా పెరేడ్ కమాండర్ గా వ్యవహరించగా, కార్యక్రమాలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు ఉన్నతాధికారులకు గౌరవవందనం సమర్పించి, పరేడ్ నిర్వహణకు అనుమతి పొందరు. అనంతరం మంత్రి, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఇతర అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక పరిశీలన వాహనంలో జిల్లా పోలీసు బలగాల ప్లటున్లను సందర్శించి, వారి వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించారు.పోలీస్ జాగిలం ముఖ్య అతిథికి ఫ్లవర్ బొకే అందజేసి గౌరవ వందనం సమర్పించింది.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మిగతా 2లో



2

## మహిళలకు ఉచిత బస్సు

లాంచనంగా ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

**దేశం మొత్తం ఏకమై జరుపుకునే ఏకైక పండుగ**

## స్వాతంత్ర్య దినోత్సవం

**ఎన్టీఆర్ భవన్ లో కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు - జాతీయ పతాకం ఎగరవేసిన ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** బ్రిటీష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎంతో మంది మహనీయులు ప్రాణ త్యాగం చేశారు. వారి త్యాగపూరితమైన పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దేశంలో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ స్వాతంత్ర్య దినోత్సవం అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం 79స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ భవన్ ఆవరణలో ఎంపీ కేశినేని శివనాథ్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మిగతా 2లో...

**సమష్టి కృషితో..**

## నెం.1గా జిల్లాను నిలుపుదాం

**స్వర్ణాంధ్ర ఆశయాలకు అనుగుణంగా అడుగులేద్దాం**

**జిల్లా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని.. స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా అడుగులేస్తూ జిల్లాను అభివృద్ధి, మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## మహిళలకు ఉచిత బస్సు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసి శక్తివంతులుగా తయారు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సును లాంచనంగా ప్రారంభించారు. మంత్రి స్వయంగా కండక్టర్ దుస్తులు వేసుకొని కాసేపు మహిళలకు స్త్రీ శక్తి టికెట్లు అందజేసి నగరంలో కాసేపు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నేటితో నెరవేర్చారన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు లోకేష్ తో కలిసి స్త్రీ శక్తి పథకం ప్రారంభించి బస్సులో విజయవాడకు వచ్చారన్నారు. రాష్ట్రంలో 11,500 ఆర్టీసీ బస్సులు ఉన్నాయని, అందులో 74 శాతం బస్సులు అనగా 8,500 బస్సులను మహిళలకు ఉచిత బస్సు కోసం కేటాయించారన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా మహిళలకు ఇటువంటి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలులో ఉందన్నారు. మన రాష్ట్రంలో సగటున 25 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రోజుకు 162 కోట్ల రూపాయలు ప్రభుత్వం పై భారం పడుతుందని, ఆ ప్రకారం సంవత్సరానికి దాదాపు 2000 కోట్ల రూపాయల ఆర్టీసీకి ఖర్చు అవుతుందని, ఆ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. కేవలం ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం నిలబడుతుందనే దానికి ఇదే నిదర్శనం అన్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు 80,000 మంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్నారన్నారు. అందులో 75 శాతం పురుషులు, 25 శాతం మహిళలు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకుని 50 శాతం చేరుకోవాలన్నారు. తాను చిన్నతనంలో పాఠశాలకు వెళ్లాలంటే బస్సులోనే టికెట్ పెట్టి వెళ్లే వారమని, కొన్ని పండుగలు సందర్భంగా ఉచితంగా బస్సు ఉన్నప్పుడు మాత్రం తన బంధువుల ఇంటికి వెళ్లేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్వాతి, ఆర్టీసీ ఆర్ఎం వెంకటేశ్వర్లు, డి ఎం పెద్దిరాజు, నగర కార్పొరేటర్ సమతా కీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, పలువురు మహిళలు,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సమష్టి కృషితో జిల్లాను నెం.1గా నిలుపుదాం

సంక్షేమంలో నెం.1గా నిలిపేందుకు సమష్టిగా అడుగులేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ లక్ష్మీశ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ధైర్యం, త్యాగాలను స్మరించుకుంటూ ముందడుగు వేస్తూ జిల్లా, రాష్ట్రం, దేశ ప్రగతికి కృషిచేద్దామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర కలను సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందని.. ఈ కార్యక్రమం అమలుతో పాటు జిల్లాలో 18.5 శాతం వార్షిక వృద్ధి లక్ష్యాల సాధనకు విస్తృత ప్రజా భాగస్వామ్యంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి నిర్వహించిన యోగాంధ్రలో జిల్లాను ముందు వరుసలో నిలిపామని.. ఇదే స్ఫూర్తితో అన్ని విధాలా ప్రగతికి చేయీచేయీ కలపాల్సిన అవసరముందన్నారు. జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల అమల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా జిల్లా జీడీడీపీ, తలసరి ఆదాయ లక్ష్యాలను చేరుకోవచ్చని.. ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యం

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దేశించి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితమే మన ఈ స్వాతంత్ర దినోత్సవం అని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరిచిపోకుండా వారి యొక్క త్యాగాలను అనునిత్యం నెమరు వేసుకుంటూ వారి అడుగుజాడల్లో జీవితం గడపాలని, మన కృష్ణా జిల్లాలో అనేక స్వాతంత్ర సమరవీరులు దేశ పోరాటలలో చురుగ్గా పాల్గొన్నారని, ఇలాంటి చరిత్ర కలిగిన జిల్లాలో మనం పుట్టడం మన అదృష్టం అని తెలిపారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం తలపెట్టిన ప్రభుత్వ పథకాల గూర్చి వివరించారు. అ నంతరం ముఖ్య అతిథులు అందరూ గాల్లోకి బెలూన్లను, కపోతాలను ఎగర వేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేదిక పై ఉన్న అతిథులను, పెరేడ్ కమాండర్ నిష్క్రమనకు అనుమతి పొంది ప్లాటున్ల వా రీగా కవాతును నిర్వహిస్తూ వేదికపై ఉన్న అతిథులకు, ఉన్నతాధికారులకు గౌ రవ వందనం సమర్పించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనను వీక్షించారు. కృష్ణా జిల్లా పోలీస్ తరపున ట్రాఫిక్ వెహికల్స్, మహిళ భద్రత కోసం ఏర్పాటుచేసిన శక్తి టీం, వజ్రా, గంజాయి పై ఉక్కుపాదం మోపే దిశగా ఈగల్ టీం వెహికల్, సైబర్ నేరాలపై అవగాహన అనే శకటాలు, డ్రోన్ కెమెరాల ప్రదర్శన అన్ని ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అంతట వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు, అధికారులు ఆ కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. శకటాల ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారికి, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రధానం అతిధుల చేతుల మీదుగా జరిగింది. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి స్టాల్స్ ప్రదర్శన అద్భుతంగా చేసిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఆయా శాఖల్లో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, సేవా పతకాలు అందజేశారు.

# దేశం మొత్తం ఏకమై జరుపుకునే ఏకైక పండుగ స్వాతంత్ర్య దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా త్రివిధ దళాలు శత్రు దేశమైన పాకిస్తాన్ పై మూడు రోజుల్లో ఘన విజయం సాధించి ప్రపంచానికి భారతదేశ సత్తా చాటారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడుకి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితోనే కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో గత ఏడాది స్వాతంత్ర దినోత్సవ కానుకగా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు ప్రారంభం కాగా, ఈ స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళల కోసం “స్త్రీ శక్తి” పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కానుకగా అందిస్తున్నారని తెలిపారు. ఇక పై మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల రాష్ట్రంలో మహిళల కు ఉపాధి అవకాశాలు, ఎంప్లాయి మెంట్ తోపాటు మహిళ సాధికారత పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని మహిళలందరూ చాలా సంతోషంగా వున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామ రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవనకుమార్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, రాష్ట్ర నగరాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలరావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగూర చరణ్ సాయి యాదవ్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, స్టేట్ అంగన్ వాడీ మీడియా కో-ఆర్డినేటర్ చెరుకూరి మాధవి, మహిళ నాయకురాలు గౌసియా, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, టిడిపి సీనయర్ నాయకులు వల్లభనేని నరసింహా చౌదరి, మాదిగాని గురునాధం, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్,, పీతా బుజ్జి, పేటేటి రాజమోహన్ కోడూరు ఆంజనేయ వాసు, ఎమ్.డి.ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## నాటి స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన అవనిగడ్డ ఉన్నత పాఠశాల

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాటి స్వాతంత్ర్య పోరాటాలకు అవనిగడ్డ ప్రభుత్వం ఉన్నత పాఠశాల స్ఫూర్తి కేంద్రంగా నిలిచిందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు.. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే జాతీయ జెండా ఎగురవేసి మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ పిలుపు మేరకు నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు ఇదే హైస్కూల్ పై జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థి కృష్ణ ప్రసాద్ ఐఏఎస్ అధికారిగా ఎదిగి ఉగ్రవాదులపై వీరోచిత పోరాటం చేశారన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో దేశం కోసం అమరులైన మహనీయుల త్యాగాలను నేటి తరం స్మరించుకోవాలన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం చల్లపల్లి మండలం యార్లగడ్డ కాగా, బందరు కోనేరు సెంటర్లో జాతీయ జెండా నేల వాలకుండా బ్రిటిష్ వారి లాఠీ దెబ్బలకు ఎదురొడ్డి పోరాడి మహాత్మా గాంధీజీచే జెండా వీరుడిగా బిరుదు పొందిన తోట నరసయ్య నాయుడు స్వగ్రామం చల్లపల్లి మండలం పాగోలు అని తెలిపారు. జెండా రూపకర్త, జెండా వీరుడు ఇద్దరి స్వగ్రామాలు అవనిగడ్డ నియోజకవర్గంలో ఉండటం గర్వకారణం అన్నారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చియ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దొర బాబు, ప్రధానోపాధ్యాయురాలు కందుల సుజాత, ఎస్ఎంసీ చైర్మన్ మణిబాబు, ఎంఎస్ కో ఆర్డినేటర్ దివి శ్రీను, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశం అగ్ర దేశంగా ఎదగాలంటే యువత కృషి చేయాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారతదేశం అగ్రదేశంగా ఎదిగేందుకు యువత కృత నిశ్చయంతో పనిచేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జాతీయ జెండా ఎగురవేసి మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ నాయకుల విగ్రహాలకు కూటమి నాయకులు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్ర శేఖర రావు దేశభక్తి గీతాలు ఆలపించారు. ప్రభుత్వ కళాశాల వసతి గృహం విద్యార్థినులు జాతీయ గీతం, జాతీయ గేయం ఆలపించి ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.సీ.సీ క్యాడెట్లు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికారం ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణానికి ప్రతిపాదన చేయండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో అశ్వారావుపాలెంలో ఒకటో నెంబర్ పంట కాలువపై శిధిలమైన వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచన చేశారు. దెబ్బతిన్న వంతెన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా శుక్రవారం పరిశీలించారు. ఇటీవల భారీ వర్షాలకు వంతెన శ్లాబు కొంతమేరకు కూలిపోగా మిగిలిన భాగం బీటలు వారి పూర్తిగా దెబ్బతిని ఉంది. ఈ సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. కాలువలో శిధిలాలు తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

## పాత ఎడ్లంక బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణా నది గర్భంలో ఉన్న పాత ఎడ్లంక గ్రామంలో వరద కోతకు గురవుతున్న బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామం వద్ద కృష్ణానది వరద పరిస్థితిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు. ఈసందర్భంగా లంక గ్రామాల్లో నది అంచు వెంబడి గృహాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీఆర్ఏ నివసించే ఇల్లు నదిలోకి కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. నది కోత బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణాలకు ప్రభుత్వ పథకం లబ్ది చేకూర్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నది వరద తగ్గి రేవు బాట పునరుద్దరించే వరకూ బోటు సౌకర్యం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖలు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సహాయక చర్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. తగ్గుముఖం పట్టిన వరద మళ్ళీ పెరిగినా పునరావాస, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎడ్లంక వాసుల కోసం అవనిగడ్డలో పునరావాస కేంద్రం నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రాధాన్యత:ఏఎంసీ చైర్మన్ కొల్లూరు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మార్కెట్ యార్డ్ ను బలోపేతం చేస్తానని ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావుని కొటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.. ఇన్సూరెన్స్ ప్రతినిధులు పెద్ది సాగర్, మారడాని రాకేష్, మల్లి బోయాజ్, చెన్ను గురుమూర్తి, ఎల్.ఎస్.ఆర్. వర్మ, మట్టా బాపూజీ పాల్గొని నూతన ఎన్నికైన ఏఎంసి చైర్మన్ కొల్లూరికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జనసేన పార్టీ కార్యాలయంలో..

**పామర్రు ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యాలయంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పామర్రు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుంప గంగాధర రావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, మండల కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి వీరాస్వామి, నువశెట్టి పవన్, సిద్ధంశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**మానవతా సంస్థ ఆధ్వర్యంలో.....** పామర్రు మానవత ఆధ్వర్యంలో శుక్రవారం పామర్రు లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించగా పామర్రు మానవత సేవ సంస్థ అధ్యక్షులు ఎన్. త్రివిక్రమరావు జాతీయ పతాకం ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మానవత జిల్లా కన్వీనర్ సీతాల ప్రసాద్, మానవత ప్రతినిధులు పి ఎం ఎస్ ప్రసాద్, పామర్తి వెంకట నారాయణ, కేశని రవీంద్రబాబు, మండపాక సుబ్బారావు, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, అల్లాడ సోమశేఖర్, మద్దిరాల ప్రభాకరరావు లతో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో...



**నాగాయలంక ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో భోగాది. రాఘవ రాణి, ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సం దర్భంగా జాతీయ పతాకము ఆవిష్కరణ జరిగింది. ముందుగా స్కూలు విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలాపన చేసి,జెండా వందనము గావింతిరి,కార్యక్రమంలో భాగంగా మండల డెవలప్మెంట్ ఆఫీసర్ సుధా ప్రవీణ్, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ -2, రామారావు,నాగాయలంక గ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారి జె. వి. వి పవన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కేశవరావు జూనియర్ అసిస్టెంట్ వర్రె. సుమన్ ఎంపీటీసీ సభ్యులు లంకె శ్రీనివాస వరప్రసాద్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు విచ్చేసి జెండా వందన కార్యక్రమాన్ని వీక్షించితిరి.

## రెవిన్యూ అధికారి కార్యాలయములో..



మండలంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో మండల రెవెన్యూ ఆఫీసర్ సి హెచ్ వీరాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినవి. వేడుకలలో భాగముగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలాపన చేసి జెండా వందనం చేసినారు. జాతీయ జెండా విశిష్టత గురించి తెలియజేసి జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేసి, గౌరవప్రదంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటమునకు, పూలమాలలు వేసినారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మండలి.కేసరి,వీఆర్వోలు భోగాది మల్లిక్, సాయి, ఆఫీస్ సిబ్బంది, రేషన్ డీలర్లు,కొల్లూరి శివ అలపర్తి శివరామకృష్ణ ప్రసాద్,రేమాల మురళి మాదివాడ.రఘువంశి,చిట్టా మల్లికార్జునరావు తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ గావించి కార్యక్రమం జయ ప్రదం చేసితిరి.

## ఉత్తమ సేవా పురస్కారాల ప్రదానోత్సవం



**గుడ్లవల్లేరు ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ సేవా పురస్కారాలు ప్రదానం చేయబడ్డాయి. మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, ఈఓపిఆర్డీ జిఎస్ఎస్ అంజనాదేవి లు పురస్కార గ్రహీతలు పంచాయతీ కార్యదర్శులు ఎజెఎల్ నరసింహారావు(గుడ్లవల్లేరు), తోట సుధారాణి(శేరీకల్వపూడి), కె.జగదీష్(కట్టవానిచెర్వు), మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ పి. బలరామకృష్ణ లకు ప్రశంసా పత్రం, మెమెంటోలు అందచేసారు. కార్యక్రమంలో పిఆర్ ఏఇ నాగేశ్వరరావు, ఎంఇఓ గోపాలరావు, ఎన్ఆర్ఇజిఎస్ ఏపిఓ స్ఫూర్తి, కార్యదర్శులు ఎలీషారావు, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నేతల ఆధ్వర్యంలో..



**నాగాయలంక ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** నాగాయలంక సమీపంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము వద్ద జాతీయ జెండా వందనం చేసి,79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు కూటమి నేతలు ఆధ్వర్యంలో డి.సి చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జున్ రావు వందన సమర్పణ చేసినారు. అనంతరం మండలి వెంకటకృష్ణా రావు 12వ రోజు శత జయంతి వేడుకలలో భాగంగా కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు. శత జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వర్ణలత టిడిపి మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు బండ్రె డ్డి మల్లికార్జునరావు బండ్రె డ్డి హరి ఏఎంసీ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్ మాదివాడ అర్జున్ రావు రేమాల బాబురావు గుడివాక శివాజీ గుడివాక శివరావు నాగాయలంక బర్రెం కుల, పి ఏ సి ఎస్ అధ్యక్షులు, తోట శ్రీనివాసరావు, సభ్యులు తాడేపల్లి పాపారావు,షేక్ జానీ,భోగి రెడ్డి బుజ్జి,లేబాక కొండలు,తలశిల.శివశంకర్ కొక్కిలిగడ్డ.నరసింహారావు ముమ్మారెడ్డి సురేష్,కమతం నరేష్,తోట.రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పమిడిముక్కల మండలంలో...



**పమిడిముక్కల ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పమిడిముక్కల మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలలో జాతీయ జెండాలను ఎగురవేసి మిఠాయిలను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎం డి ఓ గోలి రామకృష్ణ, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంఈఓ శ్రీనివాస్, ఏపీఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కపిలేశ్వరపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పిఎసిఎస్ లో వద్ద జరిగిన కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ రాజులపాటి రామాంజనేయ ప్రసాద్, మొవ్వ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యెండూరి పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పామర్తి నందిని కి పాఠశాల తరఫున ఐదు వేల రూపాయలు నగదు బహుమతిని నాయకులు, చేతుల మీదుగా అందజేశారు. ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు తమ్మన వేణుగోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో గ్రామ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి, దాతలు లోయ కుటుంబరావు, సుబ్రహ్మణ్యశాస్త్రి, రాజగోపాల్ రెడ్డి, చెన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు మండలంలో..



**గుడ్లవల్లేరు ఆగస్టు 15 మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, మార్కెట్ యార్డుల్లో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగుర వేసారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తి దాయకంగా స్మరించుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి. లోకరాజు జెండా వందనం నిర్వహించి తెలుగు గడ్డపై ఉయ్యాలవాడ నరసింహారావుతో మొదలైన విప్లవం స్వాతంత్ర్యోద్యమంగా రూపుదాల్చి, భగత్ సింగ్, రాజ్ గురు, అల్లూరి సీతారామరాజు లాంటి ఎందరో మహనీయుల ప్రాణాల త్యాగ ఫలితంగా, గాంధీ మహాత్ముడు, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ అహింసా స్ఫూర్తితో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అనంతరం స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిటి రత్నకుమారి, ఆర్ఐ జి. హనుమంత రావు, ఎస్ఏ పి. శివకుమార్, జెఏ చిరంజీవి, విఆర్వోలు ప్రకాష్, మల్లి, భాస్కర్, వసుంధర తదితరులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



**మండల పరిషత్ కార్యాలయంలో..** ఎంపిపి కొడాలి సురేష్ జెండా వందనం నిర్వహించగా, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, ఈఓపిఆర్డీ జిఎస్-ఎస్ అంజనాదేవిలు గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి, అమరజీవుల త్యాగ ఫలితమే భరత దేశ స్వాతంత్ర్యం అన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది దివ్య స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి, జాతీయ జెండా ఔన్నత్యం గురించి, దేశభక్తిని పెంపొందించేలా చేసిన ప్రత్యేక గీతాలాపన, ఎంపిపి పాఠశాల-2 విద్యార్థులు పాడిన జాతీయ గీతాలు అలరించాయి. అనంతరం చాక్లెట్లు, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పిఆర్ ఏఇ నాగేశ్వరరావు, ఎన్ఆర్ఇజిఎస్ ఏపిఓ నత్తా స్ఫూర్తి, కార్యదర్శులు ఎలీషారావు, కె.జగదీష్, డిఏ దీపిక, డబ్ల్యుఏ జ్యోతి జయరాం, పంచాయతీ, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ పరిధిలో గుడ్లవల్లేరు పంచాయతీ, లైబ్రరీల్లో ఎంపిడిఓ ఇమ్రాన్ జెండా వందనం చేసారు.



**వ్యవసాయ మార్కెట్ యార్డులో..** గుడ్లవల్లేరు ఎఎంసి ఛైర్మన్ పొట్లూరి రవికుమార్ జెండా వందనం చేసి, స్వాతంత్ర్య సరయోధుల త్యాగాలను స్మరిస్తూ గాంధీ మహాత్ముడు, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్ తదితరుల త్యాగ ఫలితంగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యంలు లభించాయన్నారు. త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కూనపరెడ్డి కళ్యాణ కృష్ణయ్య, డైరెక్టర్లు అనగాని లీలా అనిల్, కంతేటి వెంకట సుబ్బారావు, కొప్పుల వెంకటేశ్వరరావు, తూము పద్మజ, యార్డు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



**ఎఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ పాఠశాలలో..** ప్రముఖ పద్య, నాటక రచయిత, విశ్రాంత పోలీస్ నిఘా విభాగ శాఖ అధికారి పి.వి.ఎన్. కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మన భారతదేశం ప్రపంచంలోనే సంస్కృతి సాంప్రదాయాలు గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ, వేదాలను గురించి శాస్త్రీయ విధివిధానాలు, దేశాన్ని పరిపాలించిన వివిధ రాజులు, వారి మత విధానాలు భారతదేశ సంస్కృతిని మార్చలేకపోయాయన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు బహుమతులు ప్రదానం చేశారు. కారకులైన ఉపాధ్యాయులను మేమేంటో, నగదు బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేజీ విద్యార్థుల ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ, శాస్త్రీయ నృత్యాలు, దేశభక్తి పాటలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రెసిడెంట్ వల్లభనేని సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ కె.వి. కృష్ణారావు, స్కూల్ ప్రిన్సిపాల్ వి.ఎ. కుంజుమాన్, వైస్ ప్రిన్సిపాల్ సత్య బాబు, స్కూల్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాస్ మూర్తి, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**శ్రీసాయి విద్యా నికేతన్ లో..** గుడ్లవల్లేరు సంతరోడ్డు లోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో 79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా డాక్టర్ బండారు శ్యాంకుమార్ జెండా వందనం చేసారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గేయాలు, నృత్యాలు చేశారు. దేశ స్వాతంత్ర్యం కొరకు ఎందరో వీరులు అమరులు అయ్యారని,వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటా మనమంతా అన్నదమ్మల్లా కలసి మెలసి ఉందామని సత్యం, అహింస, ఐకమత్యం తో ముందుకు సాగాలని డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం అందుకుంటున్న సిఐ కే.ఏసుబాబు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన అవార్డులు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. ఏసుబాబు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఇంచార్జీ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్పీ ఆర్ గంగాధరరావు ప్రశంస పత్రం అందజేశారు.

## మచిలీపట్నం తపాలా విభాగం ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ర్యాలీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మచిలీపట్నం తపాలా విభాగ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి కోనేరు సెంటర్ వరకు త్రివర్ణ పతాక ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో భారత దేశ భూస్వరూపాన్ని చిత్ర రూపంలో రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలలో ప్రతిభ కనబర్చిన ఉత్తమ ఉద్యోగులకు డివిజన్ స్థాయి ముఖ్య అతిథి జి.శివ నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ కార్యాలయం వారు అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ హెడ్స్ టి.నాగరాజు, కె.వి.కిరణ్ కుమార్, జి.వి. బెనర్జీ, హెడ్ పోస్ట్ మాస్టర్ ఎం.శివ ప్రసాద్ బాబు, అఖిల భారత ఎస్.సి. ఎస్.టి.సంక్షేమ సంఘం డివిజనల్ కార్యదర్శి పి.వి.రాజకుమార్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరంలో మచిలీపట్నం కీలకపాత్ర....



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మచిలీపట్నం లేడీ యాంప్తుల్ బాలికల కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్వాతంత్ర సమరంలో మచిలీపట్నం కీలకపాత్ర వహించిందని ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలమే నేటి స్వాతంత్రం అని మచిలీపట్నం కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత కొల్లు శ్రీనివాసరావు అన్నారు. లంచగొండి రాజకీయ నేతలను ప్రోత్సహించవద్దని అప్పుడే స్వతంత్ర ఫలాలను మనం అనుభవించవచ్చని అన్నారు. స్వాతంత్ర సమరయోధులను కులాలు వారిగా విడగొట్టి ఆరాధించడం సరైనది కాదని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి కంకణం కట్టుకోవాలని అన్నారు. లేడి యాంప్తుల్ కళాశాలకు చెందిన ఇద్దరు కు ఉత్తమ జిల్లా స్థాయి అధ్యాపకులుగా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. మచిలీపట్నం లేడీ అమ్ముల్ కళాశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయిలోరెండొవ ర్యాంక్ రావడం శుభ సూచకమని అన్నారు.కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ భారత దేశమంతా గర్వంగా వెలుగెత్తుతున్న జాతీయ జెండా కృష్ణాజిల్లాలో పుట్టడం మనకు గర్వకారణం అని అన్నారు.భోగరాజు పట్టాభి సీతారామయ్య పుట్టిన మచిలీపట్నంలో పింగళి వెంకయ్య ఆంధ్రజ్యోతి కళాశాలలో సంస్కృతం అధ్యాపకులుగా పనిచేయటం మనకు గర్వకారణం అని అన్నారు. మహిళల హక్కుల కోసం అనేక చట్టాలు వచ్చాయని మహిళల విద్య దేశానికి పునాది అని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతి అందజేత



**ఏ.కొండూరు, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** మండలంలోని ఖమ్మంపాడు ఏ కొండూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024, 25 విద్యా సంవత్సరం పదవ తరగతిలో తరగతి ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు, సోషల్ సబ్జెక్టులో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ప్రథమ ద్వితీయ నగదు బహుమతులను రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కేపీ మంగమ్మ (రేవతి బలరాం) అందించారు. 79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ నగదు బహుమతులను విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయురాలు మంగమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయటానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డిజేయం డి.ప్రసాద్, సర్పంచ్ రజిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా

# స్వాతంత్ర్య ఫలాలను అందుకుంటున్నాం

### రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా మనం నేడు స్వాతంత్ర్య ఫలాలను అందుకుంటున్నామని, వారిని స్మరించుకోవడం మన కర్తవ్యం అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాష్ట్ర మంత్రి 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. అనంతరం బెలూన్లను ఎగురవేసి ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు అని అంటూ మనకు లభించిన ఈ స్వాతంత్ర్యం అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధీ, కృష్ణా జిల్లాకు చెందిన అయ్య దేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, తోట నరసయ్య నాయుడు, కృష్ణ పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరు కృష్ణారావు వంటి అనేకమంది మహనీయుల త్యాగాల ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఆశాలత, ఉప పర్యవేక్షకులు డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ యం వో డాక్టర్ నిరంజన్ రావు, ఉప పర్యవేక్షకులు డాక్టర్ భానుమూర్తి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి, ఉప పర్యవేక్షకులు ఆశ సజని, కార్పొరేటర్ అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, లోగిశెట్టి స్వామి స్థానిక నాయకులు సుబ్రహ్మణ్యం, పలువురు వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లో ..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా, విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ స్వాతంత్ర్య వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించింది. తొలుత మహాత్మా గాంధీ, ఇతర జాతీయ నేతల చిత్రపటాలకు మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ఈ రోజు మనం గర్వంతో, ఉత్సాహంతో, మన హృదయాల్లో అగ్నిజ్వాలలతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మన త్రివర్ణ పతాకం ఆకాశంలో ఎగురుతూ, ప్రతి గాలిలో మన పూర్వీకుల త్యాగ గాథలను వినిపిస్తోంది. స్వాతంత్ర్యం కోసం తమ యౌవనాన్ని, తమ రక్తాన్ని, తమ ప్రాణాలను అర్పించిన మహానుభావుల పుణ్యఫలమే ఈ రోజు. మహాత్మా గాంధీ ఇచ్చిన అహింసా దీక్ష, సుభాష్ చంద్రబోస్ అజేయ పోరాటం, అల్లూరి సీతారామ రాజు వీరత్వం ఇవి శాశ్వత స్ఫూర్తి స్తంభాలు. ప్రతి రైతు పొలంలో, ప్రతి కార్మికుని చెమటలో, ప్రతి విద్యార్థి కలల్లో,ప్రతి సైనికుడి ధైర్యంలో స్వాతంత్ర్యం జీవిస్తుంది. మన తరం సృష్టించే భారతదేశం అవినీతి రహితం, వెనుకబాటు లేని, సాంకేతికంగా శక్తివంతమైన, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే భారత్ కావాలి అని అన్నారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు ప్రగతిని రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీ జి ఎం మిలిన్ సౌ లస్కర్ జనరల్ మేనేజర్ రంగబాబు తదితరులు పాల్గొన్నారు.



## వీరుల త్యాగఫలం మన స్వాతంత్రం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం కానూరు గ్రామంలో స్థానిక సచివాలయంలో,ఎలిమెంటరీ స్కూల్, హై స్కూల్‌లో పంద్రాగస్టు సందర్భంగా స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన ఎందరో వీరుల త్యాగఫలం మనకు స్వాతంత్రంగా సిద్ధించిందని అయన అన్నారు.బ్రిటీషువారి దాస్యశృంఖలాల నుండి భరతజాతిని విడిపించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని మనం జాగ్రత్తగా వినియోగించుకోవాలని,మన అభ్యున్నతితో పాటు దేశ అభ్యున్నతికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తుచేసుకోవాలని,వారికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు.అనంతరం 10వ తరగతిలో ప్రతిభ కనపరిచిన మొదటి ర్యాంక్ విద్యార్థికి 2000 రెండవ ర్యాంక్ విద్యార్థికి 1500 మూడవ ర్యాంక్ విద్యార్థికి వెయ్యి రూపాయలు నగదు ఇచ్చి ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షుడు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, దివి మహేష్, సర్పంచ్ లక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు, పీత రాము, బొలిశెట్టి నాని, బొమ్మిడి ఏడుకొండలు, వంక కాశి, ఈవన ఏసు వీర చిన్న,, కో ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది సచివాలయం సిబ్బంది, హై స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 75స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను త్యాగం చేశారని, వారిని ఈ సందర్భంగా తలుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలన్నారు. ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ మాట్లాడుతూ అందరికీ స్వాతంత్ర్య శుభాకాంక్షలు అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4. ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర కార్యక్రమాలతో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రగతి పథంలో ముందుకు నడవాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ మనం స్వాతంత్ర్యం కోసం వివిధ మార్గాల ద్వారా ప్రయత్నించినప్పటికీ చివరికి సత్యాగ్రహంతో సాధించుకున్నా మన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి కలెక్టర్, ట్రైని కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులకు చాకెట్లు పంపిణీ చేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్, ట్రైని కలెక్టర్, డిఆర్ఓ కలెక్టరేట్‌లోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

# ఎంతోమంది ప్రాణ త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది



**విజయవాడ, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ వారి ఆక్రమణ నుంచి భారతదేశాన్ని కాపాడేందుకు ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధులు ఉద్యమాలు చేసి ప్రాణాలు అర్పించారాని వారి త్యాగాల ఫలితంగానే భారతదేశంకు స్వాతంత్రం వచ్చిందని టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 19వ డివిజన్ వైవి రావు హాస్పిటల్ రోడ్ లో సిరాజ్ ఆధ్వర్యంలో, 5వ డివిజన్ అమ్మ కళ్యాణ మండపం ఏరియాలో షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. జాతీయ జెండాలు ఆవిష్కరించి, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 19వ డివిజన్లో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వారి యొక్క ఆశయాలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడు పై ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపట్టిన "సూపర్ సిక్స్" పథకాలలో భాగంగా మహిళల సంక్షేమానికి మరో చారిత్రాత్మక అడుగు వేసిందన్నారు. రాష్ట్రంలోని మహిళల కోసం ఉచిత బస్సు సదుపాయం అమలు చేస్తూ, వారికి ఆర్థికంగా, సామాజికంగా మరింత బలాన్ని అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గద్దె క్రాంతి అభినందనలు తెలియజేసారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు చెప్పే సూపర్ సిక్స్ పథకాలు అమలకు సాధ్యం కావని ఎన్నికల ప్రచారంలో వైకాపా నాయకులు అన్నారని సాధ్యం కానీ హామీలను సుసాధ్యం చేస్తూ చంద్రబాబు ప్రతి హామీనీ నెరవేరుస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలలో హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసీన్ బాషా, భాగం సాయి ప్రసాద్, ఎస్.ఫిరోజ్, కోడూరు సుబ్రహ్మణ్యం, నాగూర్, అమీర్, రాచమళ్ళ ఆంజనేయులు, దున్నా ఏసురత్నం, ఏసుపోగు మోజెష్, ఇంతియాజ్, పిడత కోటేశ్వరరావు, దూపాటి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలు, కార్పొరేషన్ సిబ్బంది ఇద్దరు రెండు కళ్ళు లాగా విజయవాడ నగరపాలక సంస్థకు సమన్వయంతో సహకరిస్తూ ఉండటం వల్లనే విజయవాడ నగరం అభివృద్ధి చెందుతుందని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ భాగ్యలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని అన్నారు. నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉదయం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ముందుగా విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర, మహాత్మా గాంధీ పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి జాతీయ జెండా పతాకా విష్కరణ చేసి జెండా వందనం చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర నగరపాలక సంస్థ జెండా పతాకావిష్కరణ చేశారు. ఎన్సిసి ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్, విద్యార్థులు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్రకి గౌరవ వందనం చేసారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అని, విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాల గురించి అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. జాతీయ స్థాయిలో కేవలం నాలుగు నగరాలకే సూపర్ స్వచ్ అవార్డు దక్కిందని అందులో విజయవాడ కూడా ఉండటం గొప్ప విషయమని, అందుకు కారకులైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. తదుపరి విభిన్న శాఖలలో ప్రతిభావంతులకు, పురస్కారాలు



అందించారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర, తో పాటు డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజ రెడ్డి, టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, సీపీఐ (ఎం) బోయి సత్యబాబు, కార్పొరేటర్ తిరుపతమ్మ, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీమ్, అడిషనల్ కమిషనర్ (పోజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, ఎకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి, బయాలజీ కామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, సురేఖ, మేనేజర్ ప్రభావతి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి భావి పౌరులుగా ఎదగాలని చలపల్లి సీఐ కే. ఈశ్వరరావు ఆకాంక్షించారు. చల్లపల్లిలోని విజయ అకాడమీ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు నిజాయితీగా, నిబద్దతతో కష్టపడి విద్యను అభ్యసిస్తే దేశానికి మేలు చేసిన వాళ్లు అవుతారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనేక మంది కష్టపడే తత్వం తగ్గి సోమరి తనానికి అలవాటు పడుతున్నారన్నారు. సమాజంలో అడుగడుగునా నేరాలు, మోసాలు పెరుగుతున్నాయని,వీటన్నిటికీ కారణం విద్యార్థి దశనుండి క్రమ శిక్షణ లేకపోవడమేనన్నారు. ఒకప్పుడు సాంకేతికత, ఆయుధాలా కోసం పరాయి దేశాలపై ఆధారపడే భారత దేశం ఇప్పుడు అన్నీ దేశాలు భారత్ వైపు చేసే స్థాయి కి వచ్చేందంటే దానికి అనేక మంది చదువుకున్న మేధావులే కారణమన్నారు. విద్యార్థులందరు వారిని ఆదర్శంగా తీసుకుని మీ బంగారు భవితకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, విజయ అకాడమీ కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు అతిథులను ఆకట్టుకున్నాయి.

## తోట్లవల్లూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తోట్లవల్లూరు ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** తోట్లవలూరు మండల పరిధిలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరులో పలు చోట్ల స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తోట్లవల్లూరు లోని ఎస్సీ కాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో ఆయన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి వారు నివసించే ప్రాంతంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల సంకల్ప పండుగ స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. కోట్లాదిమంది త్యాగాలతో మనకు లభించిన స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులకు నివాళులర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అలాగే ప్రజలు ప్రతి ఒక్కరూ స్వాతంత్రం కోసం పోరాడిన అమరులకు నివాళులర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఎండిఓ రవికాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషిచేస్తాం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి, ఆదర్శవంతమైన సొసైటీగా మంగళాపురం సొసైటీని నిలిపేందుకు కృషిచేస్తామని సొసైటీ చైర్ పర్సన్ పరుచూరి వెంకటేశ్వర రావు అన్నారు. మంగళాపురం సొసైటీ చైర్ పర్సన్‌గా నియమితులైన పరుచూరి వెంకటేశ్వర రావు, పర్సన్లు గొరిపర్తి వెంకటేశ్వర రావు, నిడమానూరి జగన్ మోహన రావు కలిసి శుక్రవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఈవో చంద్ర రవి కుమార్, ఎంపిటీసీ సభ్యరాలు పిట్టు వెంకటేశ్వరమ్మ, కిలారు పూర్ణచంద్ర రావు, మాలెంపాటి వేణు గోపాల్, ముక్కు వెంకటేశ్వర రావు తదితరులు సొసైటీ చైర్ పర్సన్, పర్సన్లను అభినందించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి స్త్రీశక్తి పథకంకు తరలి వెళ్లిన బస్సులు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్ సర్వీసును శుక్రవారం ఆగస్టు 15 నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా మండలంలోని కంభంపాడు గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు కొప్పుల సౌరి మండలంలోని వెలుగు కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి స్త్రీ శక్తి సభకు వెళుతున్న బస్సును జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాంబాబు, ఏసీఎస్ అధ్యక్షుడు చల్లపల్లి కృష్ణ, డైరెక్టర్లు కృష్ణ,దారా కిరణ్, బుజ్జి,జీ రమేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,నాగు, దావీదు, సోమయ్య, సిపాయి రామారావు, గోపాలకృష్ణ, వివోఏలు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారి కార్యాలయములో..



**నాగాయలంక ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** మండలంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో మండల రెవెన్యూ ఆఫీసర్ సి హెచ్ వీరాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినవి. వేడుకలలో భాగముగా జాతీయ జెండా విశిష్టత గురించి తెలియజేసి జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేసి, గౌరవప్రదంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటము నకు,పూలమాల వేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మండల కేసరి వీఆర్వోలు భోగాది మల్లిక్, సాయి, ఆఫీస్ సిబ్బంది, రేషన్ డీలర్లు,కొల్లూరి శివ అలపర్తి శివరామకృష్ణ ప్రసాద్,రేమాల మురళి మాదివాడ.రఘువంశి,చిట్టా మల్లికార్జునరావు తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ గావించి కార్యక్రమం జయ ప్రదం చేశారు.

## పోలిశెట్టి పాడు జెడ్పీ హై స్కూల్‌లో కొత్త లైబ్రరీ ప్రారంభం



**ఏ కొండూరు, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** మండలంలోని పోలిశెట్టిపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్రిడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఆధునిక లైబ్రరీని గ్రామ సర్పంచ్ బి. చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన, మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో పుస్తకాల ప్రాధాన్యం అవసరమని, లైబ్రరీని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. శోభన్ బాబు, పి ఎం సి చైర్మన్ కె నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖులు వాసం మునియ్య, వాకా కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీకొండలమ్మ గుడిలో 400 శ్రావణమాస వ్రతములు



**గుడ్లవల్లేరు ఆగస్టు 15 మేజర్ న్యూస్:** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో శ్రావణమాసం అనగా 4 వ శ్రావణ శుక్రవారం సందర్భంగా షుమారు 400 మంది పైగా సువాసినులచే సామూహిక వరలక్ష్మీ వ్రతములు జరిగినవి. దేవస్థానం ముఖ్య అర్చక శివ సంతోష్ శర్మ ఋత్విక్కులు పాల్గొనగా దేవస్థానం సిబ్బంది, సేవ భక్తులు సమిష్టిగా కృషిచేసి అత్యంత వైభవముగా వ్రతములు జరిపినారు. వ్రతములు అనంతరం సువాసినులు, భక్తులకు అందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపినారు.

## భక్తి శ్రద్ధలతో 'అర్భయిన్' కార్యక్రమం





**పమిడిముక్కల ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని అలినఖిపాలెంలో మొహర్రం చివరి దినాలలో నిర్వహించే ముఖ్యమైన ఘట్టం అర్బయిన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున పీర్ల ఊరేగింపు జరిపారు. మొహరం పూర్తయిన అనంతరం 40 రోజున ముస్లిం సోదరులు సంతాప దినంగా నిర్వహించుకునే అర్బయిన్ కార్యక్రమం వారికి ప్రధానమైందని ఈ సందర్భంగా మత గురువులు తెలిపారు. షియా ముస్లింలు ఈ సందర్భంగా భారీగా పీర్ల ఊరేగింపు తో పాటు భక్తి శ్రద్ధలతో రక్తతర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఆగస్టు 15 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో శుక్రవారం జరిగిన వీరంకి వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులు గీతాంజలి - కిరణ్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తెలుగుదేశం నాయకులు కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.

## "సేవా స్ఫూర్తికి గౌరవం" - ఉత్తమ ప్రతిభ పురస్కారం పొందిన గన్నవరం ట్రాఫిక్ సీఐ



**గన్నవరం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** గన్నవరం జాతీయ రహదారిపై నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో పాటు ఎయిర్ పోర్ట్ కి వచ్చివెళ్లే వీఐపీల రద్దీని సమన్వయం చేస్తూ వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా సిబ్బందిని కోఆర్డినేట్ చేసి తనదైన శైలిలో ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్న ట్రాఫిక్ సీఐ వి.పెద్దిరాజుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన ప్రతిభను ఉన్నతాధికారులు గుర్తించారు. అందులో భాగంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ,జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ సమక్షంలో జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర చేతులు మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని ట్రాఫిక్ సీఐ వి.పెద్దిరాజు అందుకున్నారు.

# నాశిరకం పనుల వల్లే ముక్త్యాల రోడ్డు మరోసారి కొట్టుకొనిపోయింది



**జగ్గయ్యపేట, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** గత సంవత్సరం వరదల నిమిత్తం మున్సిపాలిటీకి వచ్చిన ప్రభుత్వ నిధులు కోట్ల రూపాయలు ఏమైనాయి. జగ్గయ్యపేట పట్టణం ముక్త్యాల రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద ప్రస్తుత వరదలకు పూర్తిగా ధ్వంసం అయిన రహదారిని పరిశీలించిన సిపిఐ పార్టీ బృందం.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోడ్డు గత సంవత్సరం వరదల కారణంగాధ్వంసం అయిందని, పాడైన రహదారి వాటర్ పైపు లైన్ మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో సుమారు రెండు కోట్ల రూపాయల నిధులను మున్సిపాలిటీకి విడుదల చేసారని మున్సిపాలిటీ పెద్దలు ప్రచారం చేసుకున్నారన్నారు.ఆ నిధులతో మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం, ఆర్ అండ్ బి శాఖల సమన్వయ చొరవతో రోడ్డు ని శాశ్వితంగా వేయకుండా మొక్కుబడిగా నాసిరకం పనులను పూర్తి చేసారని ఆయన ఆరోపించారు.వరదలలో హిందూ స్మశానలు సైతం కొట్టుకొని పోయాయని ఆయన అన్నారు.పాడైన రోడ్డు, పైపులైన్ మరమ్మతుల పేరుతో, మున్సిపాలిటీ పరిధిలో వరదల పనుల నిమిత్తం సుమారు కోట్ల రూపాయల పనులను పూర్తి చేసినట్లు పేపర్ లో పలు కథనాలు వచ్చాయన్నారు.కాని ఇప్పటి వరకు పూర్తి కాని పనులతో ముక్త్యాల రోడ్డు పలు ప్రమాదాలకు తావిస్తూ ప్రజలు పలు ఇక్కట్లకు కారణం అయిందని ఆయన అన్నారు.గత సంవత్సరం వరదలకు పనులు పూర్తి చేసిన్నట్లు కనబడ్డ శ్మశాన వాటిక ముక్త్యాల రోడ్డు మరలా చిన్న వానకి సైతం కొట్టుకొని పోవడానికి ఆశ్చర్యాని తలపిస్తుంది.వరదలకు ముక్త్యాల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.గతంలో ప్రభుత్వం వరదలకు ధ్వంసం అయిన రోడ్ల పలు అభివృద్ధికి కోట్ల రూపాయల పనులకు నిధులను విడుదల చేసిన కథనాలు వెలువడ్డాయి.పనులు నాణ్యత లోపం వల్ల ప్రస్తుత వరదల కారణంగా రోడ్డు పూర్తి స్థాయిలో ధ్వంసం కావడం పై మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి శాఖల పని తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే పట్టణానికి ప్రధాన రహదారిని పూర్తి చేయాలని,వాహనదారులు ఇక్కట్లను దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ధ్వంసం అయిన రహదారిని శాశ్వితంగా నిర్మించాలని, రోడ్డు కి పాలేరు వాగు వైపు రివిట్ ని ఏర్పాటు చేయాలని, ధ్వంసం అయిన హిందూ స్మశాన వాటికను సైతం పునః నిర్మించాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ,మండల సహాయ కార్యదర్శులు పోతుపాక వెంకటేశ్వర్లు,మహ్మద్ అసదుల్లా, షేక్ కరీం,మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,పట్టణ సీనియర్ నాయకులు భోగ్యం నాగులు,షేక్ ముజీం,ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు,ఏఐయస్.యఫ్ అధ్యక్షులు షేక్ చాందు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతకు ఐకమత్యంతో ముందడుగు వేద్దాం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** దేశ సమగ్రతకు, మనందరి భవిష్యత్తు కోసం మరింత శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించుకునే క్రమంలో ఐకమత్యంగా ముందడుగు వేద్దామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి పిఎసిఎస్ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముందుగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు. త్రిసభ్య కమిటీ చైర్మన్గా యేదులూరి వెంకట శివ, సభ్యులుగా పగడాల శ్రీనివాసరావు, షేక్ మీరావలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు విశేష సేవలను అందించాలని వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీపీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి. కొండూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీయుపి పాఠశాల, పంచాయతీ కార్యాలయం, లైబ్రరీ,లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ల్లో జి.కొండూరు మండల పరిషత్ అధ్యక్షురాలు వేముల కొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురావేసి,మహాత్ముల విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, కో ఆప్షన్ హుస్సేన్ ఎంఈఓ పజ్జూరు నరసింహ రావు, ఏవో ఈశ్వరి దేవి,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది,వార్డు పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వర రావు,వేములకొండ విష్ణు, ఉంద్ర కొండ నాగరాజ్, గోవింద్, వేములకొండ నాని, యగ్నేష్, కిషోర్,పజ్జురుగోపి, పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యయులు,,విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు

## కూరాడ ఎంపిపి పాఠశాలలో..



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** దళితవాడలోని ఎంపిపి పాఠశాలలో ఎంఇఓ-2 జి. గోపాలరావు జెండా వందనం చేసారు. విద్యార్థులు స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగించే జాతీయ గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా దాతృత్వంతో పాఠశాలకు 6 డెస్క్ బెంచీలు సమకూర్చిన పాఠశాల పూర్వ విద్యార్థులు కారె నాగేశ్వరరావు కుమారులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, పోతురాజులను అభినందిస్తూ ఎంఇఓ గోపాలరావు సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ పద్మావతి, హెచ్ఎం లక్ష్మీ కుమారి, సిఆర్పీ నాగరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పి ఆర్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



**గన్నవరం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం, గొల్లనపల్లి గ్రామంలోని లైట్ హోమ్ సంస్థలో పి ఆర్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఎల్ టి ఎ రాష్ట్ర అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా పి ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గన్నవరం బీజేపీ నాయకులు నిడుమర్తి నాగేశ్వరరావు, కృష్ణా జిల్లా బీజేపీ నాయకులు మోర్ల మహేందర్, కృష్ణా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గన్నవరం, మేజర్ న్యూస్ :** గన్నవరం గ్రామ పంచాయతీ ఆవరణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పి.ఆర్.కే. ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, బీజేపీ నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్ ఎల్ టి ఎ సంఘం అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శేష్ కుమార్, నాయకులు రమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు సొసైటీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు మండలంలోని కుంటముక్కల ఆత్కూరు జి కొండూరు కవులూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సొసైటీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్లు శ్రీనివాసరావు సుఖవాసి శ్రీహరి ఈమని మురళి చెరుకూరు గంగయ్య మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం కొరకు ఎంతోమంది మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని చైర్మన్ పజూరు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు విద్యార్థులు ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ నాయకుల వేషధారణలో పలువురిని విశేషంగా కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్, తెదేపా నాయకులు పజ్జూరు విజయ్ కుమార్, పటా పంచల నరసింహారావు, పజ్జూరు వెంకటేశ్వరావు బుల్లి,చందా చిన నాగయ్య పాల్గొన్నారు.

# కృష్ణానది వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

## అధికారులకు ముందస్తు చర్యలపై సూచనలు అందించిన ఎమ్మెల్యే



**తోటవల్లూరు ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలోని కరకట్ట వద్ద పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కృష్ణానది వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత ఏడాది 9 నుండి 10 లక్షలు నీరు వచ్చి నప్పటికీ ఎటువంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు తీసుకోగలిగామని, అదే విధంగా ఈ ఏడాది కూడా ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 5 లక్షల క్యూసెక్కులు మాత్రమే నీరు వస్తున్నప్పటికీ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని కృష్ణా నది పరివాహ ప్రాంతంలో కరకట్ట కరకట్ట వెంబడి ఉన్న గ్రామాలు, లంక గ్రామాల ప్రజలు కూడా వాస్తవ పరిస్థితులను గ్రహించి అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైనప్పుడు అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తారని, ప్రజలు సహకరించి ఆ కేంద్రాలకు తరలి రావాలని ఆయన కోరారు. ముందస్తు చర్యలు తీసుకోకపోయినట్లయితే తదుపరి జరిగే పరిణామాలకు చింతించవలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తహసిల్దార్ కుసుమకుమారి, ఎండిఓ రవివర్మ లతోపాటు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కోడూరు ప్రధాన సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు ప్రధాన సెంటర్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగితాల సుదర్శన్ రావు ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. ఎక్స్ మిలట్రీ చిట్టిపోలు శ్రీనివాసరావు జెండా వం దనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆగస్టు 15 భారతదేశం స్వాతంత్ర్యము వచ్చి 79 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా కోడూరు ప్రధాన సెంట ర్ లో జాతీయ జండా వందనం జరుపబడింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ టి ఐ జిల్లా అధ్యక్షుడు టి సౌరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోట కేశవ పెరుమల్లు, ముల్లపూడి సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అవనిగడ్డ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నరహరశెట్టి శివన్నారాయణ, సనక కుటుంబరావు సీనియర్ నాయకులు, యానాది మహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు మంగళగిరి శ్రీనివాసరావు వివిధ పార్టీల నాయకులు అధికా రులు ఆటో యూనియన్ ఓనర్స్ డ్రైవర్లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోడూరు కోపరేటివ్ బ్యాంక్‌లో ...

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంగం పిఏసిఎస్ అధ్యక్షులు పోతబోయిన కరుణకుమార్ ఆధ్వర్యంలో కోడూరు పరపతి సం ఘం బ్యాంకులో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పోతబోయిన కరుణకుమార్, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, పాతబోయిన సీతా రత్న సాయిబాబా, బడే వీరబా బు, కాగిత రామారావు, కృష్ణాజిల్లా జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు కొండవీటి సునీత, బడే భవన్ నారాయణ, వేములపల్లి రాజేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పాలకాయ తిప్ప మెరిన్ పోలీస్ స్టేషన్‌లో..



కోడూరు మండల పరిధిలోని పాలకయతిప్ప కోస్టల్ పోలీస్ స్టేషన్‌లో మెరైన్ సీఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెరిన్ ఎస్ఐ ఉజ్వాల్ కుమార్, ఎస్ఐ పూర్ణ మాధురి, రైటర్ రహమాన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాలకాయతిప్ప ప్రైమరీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. సీఐ ప్రసంగిస్తూ స్వతంత్ర సమర యోధుల ఘనతను వివరిస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ భావితరా లకు వారి గొప్పతనం గురించి తెలియ పరచాల సిన బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి, పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

### ఊటగుండం ప్రాథమిక పాఠశాలలో..

కోడూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఊటగుండంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో 2025 ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ టెస్ట్ లో ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయిలో 1వ ప్లేస్ సాధించిన ఊటగుండం శివారు చేబోయినదిబ్బ కు చెందిన బట్రాజు కావ్య, వారి తల్లిదండ్రులకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవనబోయిన కనకదుర్గ, వైస్ ఎంపిపి చేబోయిన లీలావతి, పంచాయతీ వార్డు మెంబర్లు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెరవలి రాంబాబు,సిబ్బంది రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామానికి పేరు తెచ్చిన కావ్యను అందరు అభినందించారు

### బడే వారి పాలెం పిఎసిఎస్ వద్ద మర్రే గంగయ్య జండా ఆవిష్కరణ

కోడూరు మండల పరిధిలోని బడేవారి పాలెం,పిఎసిఎస్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన బడేవారిపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు మరే గంగయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిట్టలంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ భావిశెట్టి ప్రభాకర్ రావు బడే వీర వెంకటరావు, సీఈవో బడే సురేష్ బాబు, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పూతబోయిన కరుణ్ కుమార్, మరె కన్నయ్య తోట రాజేష్, గుడివాక శివ కృష్ణ తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ

**పామర్రు ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** పామర్రు లోని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగం గా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, నూతక్కి రామాంజనేయులు, లాజరస్, ఆరుమళ్ళ అనిత, చలసాని శ్రీ దివ్యలతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్సిపి కార్యాలయంలో...** పామర్రు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు లతో పాటు పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్స వ విశేషాలను వివరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

**పెదపారుపూడి ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.శ్రీను నాయక్ జాతీయ పతాకావిష్కరణ చేయగా కార్యాలయ సిబ్బంది, మండల పరిధిలోని గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట,ఆగస్టు 15,మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలో బంగారు కొట్ల సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరవేసి శుభాకాం క్షలు తెలిపిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు. ఈ సందర్భంగా మాట్లాడుతూదేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచ దేశాలలో అన్ని విధాలా బలమైన శక్తిగా భారతదేశం ఎదుగుతున్న తరుణం ఇది. ఇటువంటి సమయంలో దేశ సమగ్రతకు, భద్రతకు, ప్రగతికి సమైక్యంగా కృషి చేసేం దుకు ఈ సందర్భంగా సంకల్పిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ధూళిపాళ్ల లక్ష్మణరావు, మైనేని రాధాకృష్ణ, కొంకిమళ్ళ మల్లు కర్రి చిన్న,గొట్టే నాగరాజు, అట్లూరి వెంకటేశ్వరరావు, కటి కల అనిల్, కుంచపర్తి నాగేశ్వరరావు, గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జ్యేష్ట రమేష్‌కు మాతృ వియోగం



జి.కొండూరు మేజర్ న్యూస్ : జి కొండూరు మండలం కొండముక్కల గ్రామానికి చెందిన మాజీ శాసనసభ్యులు జ్యేష్ట రమేష్ కు తన మాతృమూర్తి విమలాదేవి ఈ నెల 13న స్వర్గస్తులైనారు ఆమె అంత్యక్రియలు 16.08.2025న వారి స్వగృహం నందుకుంట ముక్కలగ్రామంలోశనివారం ఉదయం 9,00 లకు అంత్యక్రియలు జరుపబడునని వారి కుటుంబ సభ్యులు తెలిపారు భౌతిక గాయానికి నియోజకవర్గంలోని పలువురు పెద్దలు ఘనంగా నివాళులర్పించారు.




## రైతులకు పూర్తిస్థాయిలో సహకారం అందించండి

**తోట్లవల్లూరు ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరుపాలెం లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన చైర్మన్, ఇతర సభ్యులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతతో వ్యవహరిస్తూ రైతు లకు అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించి సహకార సంఘా నికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా నూతన పాలకవర్గ స భ్యులకు ఎమ్మెల్యే కుమార్ రాజా సూచించారు. అలాగే రైతులకు అవసరమై న సమయంలో రుణాలు అందించడంతోపాటు, ఎరువులను కూడా సక్రమ మైన పద్ధతిలో ప్రతి రైతుకు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర వాణి జ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావుతో పాటు పెద్ద సంఖ్య లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు రైతులు పాల్గొ న్నారు. తొలుత ఎమ్మెల్యే కుమార్ రాజా పిఎసిఎస్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## బాధితురాలి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**తోట్లవల్లూరు ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యాకమూరు గ్రామంలో చెరుకుపల్లి విజ యలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మం జూరైన చెక్కును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న విజయలక్ష్మిని ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా 25,541 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆమె ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. సుమన్, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## లంక లితీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** స్థానిక జాలి స్విమ్మింగ్ పూల్ లో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా లంక లితీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిర మును ప్రారంభించినారు. లంక లితీష్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం బ్రిటిష్ వారిపై మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు ఎంతో మంది త్యాగమూర్తుల ఉద్యమాల ఫలితమే 79 వ స్వాతంత్ర్య దినో త్సవం ఆయన కొనియాడు అనంతరం మూడు రంగుల జెండాను ఎగరవేసి రక్తదాన కార్యక్రమం, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయుకులు, కార్యకర్తలు, తెలుగుయువత పాల్గొన్నారు

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కోడూరు మేజర్ న్యూస్ :** ఈరోజు జనసేన పార్టీ ఆఫీస్‌లో మండల పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన కూటమి నాయకులు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో పాటు అభిమాను లు కలసి జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, కోడూరు టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కోట రాంబాబు, పిఎసిఎస్ బ్యాంక్ అధ్యక్షులు పోతబోయిన కరుణకుమార్, సీతారత్న సాయిబాబు, ముద్దునేను చందర్రావు, కాగిత రామారావు,మరియు పార్టీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన పొలాలను పరిశీలించిన విక్కుర్తి



**కోడూరు మేజర్ న్యూస్ :** ముంపునకు గురైన పొలా లను ప్రముఖ పారిశ్రామి కవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివా సరావు పరిశీలించారు. అవ నిగడ్డ, కోడూరు మండలా లలో పర్యటించిన విక్కుర్తి, గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ శుక్రవారం మాచవరం పరలో నీట మునిగిన పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. నీటిలో నానిపోయి పాడైన నారును రైతులు శ్రీనివాస్ కు చూపించి, ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో అక్కడ రైతులు భూపతి శ్రీనివాస్ రావు,బొప్పన మురళి, భూపతి నాంచారయ్య,చందన బోసు,వారితో పాటు విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా బుజ్జీ,బర్మా శ్రీనివాసరావు, ఎస్ పున్నయ్య చౌదరీ రైతులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించి, స్వాతంత్ర్య దినోత్సవం, కృష్ణాష్టమి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు దేశ భక్తిని, స్వాతంత్ర్యం విలువను నేర్పించడానికి ఒక ముఖ్యమైన సందర్భం అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, గుర్తుచేసుకొని, జాతీయ సమైక్యతను పెంపొందించడం, బాధ్యతాయుతమైన దేశభక్తి గల పౌరులుగా తీర్చిదిద్దడం, భవిష్యత్తులో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, చక్కని వేదిక, భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియజేస్తూ అన్నిమతాల వారు జరుపుకునే పండుగ అని ఉద్ఘాటించి, అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకృష్ణాష్టమి ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ ధర్మాన్ని పరిరక్షించడానికి, దుష్ట శిక్షణచేయడానికి కృష్ణుడు భూమిపై జన్మించాడని నమ్ముతారు. విద్యార్థులు నేషనల్ లీడర్స్ గా వేషధారణలు ధరించి నృత్యప్రదర్శనలు, పిరమిడ్స్ చేసి దేశభక్తిని తెలియజేశారు. కృష్ణాష్టమిని పురస్కరించుకొని చిన్ని కృష్ణుడు, గోపికలు వేషధారణలు ధరించి నృత్యప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ జి.యం.యం మురళి కృష్ణ, ఆర్ఐ జె రాజేష్ బాబు, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షుడిగా జానలపాటి వేణుగోపాల్ రెడ్డి?

- మాస్ లీడర్ గా మండలం లో గుర్తింపు
- ఎమ్మెల్యే వసంతకు అభినందన వెల్లువ
- సైకిల్ కు టిడిపి జెండా కట్టి చంద్రబాబు పాదయాత్రకు ఖమ్మం పయనం
- సమైకాంధ్రాకు మద్దతుగా ఆమరణ నిరాహార దీక్ష
- వైసీపీ ప్రభుత్వంలో తన సతీమణిని ఎంపీటీసీగా గెలిపించుకొన్న రికార్డు
- గతంలో రెడ్డిగూడెం సర్పంచిగా సమర్థవంతంగా పరిపాలన
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



**రెడ్డిగూడెం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండల నూతన టిడిపి అధ్యక్షుడిగా రెడ్డిగూడెం శివారు కొత్త రెడ్డిగూడెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు జానలపాటి వేణుగోపాల్ రెడ్డి నియామకం దాదాపు గా ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. టిడిపి పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మండలంలో దేశం పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేయడంలో వేణుగోపాల్ రెడ్డి సఫలీకృతులయ్యేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హైదరాబాదు నుండి సత్తుపల్లి వైపు నిర్వహించిన పాదయాత్రకు రెడ్డిగూడెం నుండి వేణుగోపాల్ రెడ్డి సైకిల్ పై ఖమ్మం వెళ్లి స్వాగతం పలికికారు. అప్పట్లోనే చంద్రబాబు వేణుగోపాల్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ నీలాంటి నాయకుడికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశీర్వదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ను వ్యతిరేకిస్తూ రెడ్డిగూడెం సెంటర్లో వేణుగోపాల్ రెడ్డి వారం రోజులు పైబడి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు ఉమ్మడి కృష్ణజిల్లా నలుమూల నుండి పలువురు టిడిపి శ్రేణులు, మేధావులు ప్రత్యేకంగా విచ్చేసి సంఘీభావం తెలిపారు. వేణుగోపాల్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడం తో పోలీసులు దీక్షను భగ్నం చేశారు. రెడ్డిగూడెం సర్పంచ్ గా వేణుగోపాల్ రెడ్డి ఐదేళ్లపాటు సమర్థవంతంగా పనిచేసి గ్రామ ప్రజల మన్ననలను పొందారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికలకు టిడిపి అధిష్టానం దూరంగా ఉండాలని ఆదేశించినప్పటికీ, తను నివాస పరిధిలోనున్న రెడ్డిగూడెం వన్ ఎంపీటీసీ నుండి తన సతీమణిని పోటీకి నిలబెట్టి వైసిపి అభ్యర్థి పై గెలిపించుకోవడంలో టిడిపిలో తన పట్టు ఏమిటో ఆయన నిరూపించుకోగలిగాడు. టిడిపి కార్యకర్తకు ఏ చిన్న అవసరం వచ్చినా ఆపద వచ్చినా ముందు వరసలో ఉండే వేణుగోపాల్ రెడ్డికి మండల టీడీపీ పదవి వరిస్తుందని ప్రచారం ముమ్మరం గా జరగడం తో తెలుగు తమ్ముళ్ళో నూతనోత్తేజం నెలకొన్నది.

**ఎమ్మెల్యే వసంతకు ప్రశంసలు వెల్లువ**

రెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షుడిగా టిడిపి నాయకులు,కార్యకర్తల అభిప్రాయ సేకరణ ద్వారా జానలపాటి వేణుగోపాల్ రెడ్డిని నియమిస్తున్నారన్న సమాచారం మండలంలో జోరుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌ను పలువురు అభినందిస్తున్నారు.

# పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి



**హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.సునీల్ చౌదరి**

**ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో పంద్రాగస్టు వేడుకల్లో న్యాయమూర్తి**

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో చదివే విద్యార్థులు పట్టుదలతో చదువుతూ అనుకున్న లక్ష్యాలను సాధించి విద్యాసంస్థకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.సునీల్ చౌదరి అన్నారు. చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో శుక్రవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయజెండాను ఎగురవేసి విద్యార్థులకు స్ఫూర్తివంతమైన సందేశాన్ని అందించారు. చదువుకున్న ప్రతి విద్యార్థీ ఎన్టీఆర్ స్కూల్ విద్యార్థినని గొప్పగా చెప్పుకునేలా ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలనీ, ఏరంగంలో ఎదిగినా సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని తెలిపారు. విద్యాసంస్థలో చదవటం గర్వకారణమని చెప్పారు. ఎన్టీఆర్ గొప్ప సినీనటులు, గొప్ప పరిపాలనాదక్షుడు, ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు స్థాపించి విద్య, వైద్యం, సామాజిక సేవారంగంలో విశేష సేవలందిస్తున్నారనీ, మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ట్రస్టు గొప్పగా నడుపుతున్నారని తెలి పారు. ప్రతి విద్యార్థి వ్యక్తిత్వం, ప్రవర్తన, విశ్వసనీయత, సామర్థ్యం, స్థిరత్వం, సృజనాత్మకత కలిగి ఉండాలనే ఆరు సూత్రాలను తెలియచేశారు. ఈ సందర్భంగా నవ్యకవితా పితామహుడు రాయప్రోలు సుబ్బారావు రాసిన ఏ దేశమేగినా ఎందుకాలిడినా పద్యాన్ని ఉదహరిస్తూ "ఏ దేశమేగినా ఎందుకాలిడినా...పొగడరా ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్ని" అంటూ విద్యాసంస్థ గొప్పతనాన్ని, గౌరవాన్ని నిలపాలనీ, చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. తొలుత న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ పేర్ని వెం కటేశ్వర్లు, ప్రిన్సిపాల్ జి.మదుసూధనరావు, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, మేకావారిపాలెం సొసైటీ చైర్పర్సన్ గుత్తికొండ వంశీకృష్ణ, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట నరసయ్య, మేకా పెద్దబ్బాయ్, మేకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికురాలు హేమలతకు మంత్రి సత్కారం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పి ఫోర్ పథకం ద్వారా పురిటిగడ్డ గ్రామంలో నిరుపేద వృద్ధురాలిని దత్తత తీసుకున్న పురిటిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పల్లికొండ హేమలత ను ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సన్మానించారు. మచిలీపట్నంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హేమలతను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ సాటి వారికి సేవ చేయడానికి సంపన్నులు కానక్కర్లేదని మంచి మనసు ఉంటే చాలని హేమలత నిరూపించిందని తెలిపారు.తన సేవా భావంతో పీ ఫోర్ పథకానికి స్ఫూర్తిగా నిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రశంసలు పొందటం హర్షణీయమని పేర్కొన్నారు.. కృష్ణాజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ,ఎస్పీ గంగాధర్ రావు,అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి. సాయిబాబు, పురిటిగడ్డ పంచాయతీ ఈవో శైలజ పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం




**విజయవాడ మేజర్ న్యూస్ :** మహనీయుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని ఎగ్జిబిషన్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గరిమెళ్ళ నానయ్య చౌదరి తెలిపారు. ఏపీ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లబ్బీపేట లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ప్రెసిడెంట్ గరిమెళ్ళ నాన్నయ్య చౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏపీ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఏపి ఎగ్జిబిషన్ అసోసియేషన్ ఏర్పడిన మొట్ట మొదటి సారిగా ఈ జెండా వందన కార్యక్రమం ఏర్పాటు చేసామనీ... అన్ని జిల్లాల సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు శివ, కోశాధికారి అచ్చయ్య, కార్యదర్శి గోపి, జానకి రామయ్య, కన్వీనర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు ఆగస్టు 15 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బద్రిరాజుపాలెం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దొంతిరెడ్డి విజయ రామరెడ్డి కుమార్తె వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999